01ATP27F_01ATP27F.qxd 27-04-2026 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు: 04

- ఆధిపత్యం కోసం నరమేధం!
- మల్లిక హత్యకు పోలీసుల నిర్లక్ష్యమే కారణం
- హిజ్రాల ఆరోపణ
- శవంతో రోడ్డెక్కి నిరసన
- మహాత్మాగాంధీ సర్కిల్‌లో శాపనార్థాలతో దద్దరిల్లిన తాడిపత్రి

రైల్వే ట్రాక్‌పై రక్తపు మడుగులో హిజ్రా మల్లిక

నినాదాలు చేస్తున్న హిజ్రాలు

మల్లిక (ఫైల్‌ఫోటో)

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

తాడిపత్రిలో హిజ్రాల మధ్య ఆధిపత్య పోరు చివరకు రక్తపాతానికి దారితీసింది. రైల్వే ట్రాక్‌పై హిజ్రా మల్లిక రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉండటంతో పట్టణం ఉలిక్కిపడింది. ఇది ముమ్మాటికీ వర్గపోరులో జరిగిన నరమేధమేనని తోటి హిజ్రాలు ఆరోపిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా కాపాడలేకపోయారన్నారు. గత పది రోజుల నుంచి రెండు వర్గాల మధ్య బధాయి, ప్రాంతాల విషయంలో గొడవలు జరుగుతున్నాయని ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని కానీ పోలీసులు లైట్ తీసుకున్నారన్నారు. ఆరోజు పట్టించుకుని ఉంటే ఈరోజు మల్లిక హత్యకు గురయ్యేది కాదంటూ బంధువులు, తోటి హిజ్రాలు కన్నీటి పర్యంతమయ్యారు. మల్లిక హత్యకు పోలీసుల నిర్లక్ష్యమే కారణమని నేరుగా ఆరోపించారు. ఆగ్రహంతో ఊగిపోయిన హిజ్రాలు మల్లిక మృతదేహంతో పట్టణంలోని మహాత్మాగాంధీ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. శవంతో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. "న్యాయం చేయాలి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. శవంతో బైఠాయించిన హిజ్రాల శాపనార్థాలు, రోధనలతో మహాత్మాగాంధీ సర్కిల్ దద్దరిల్లింది. దాదాపు గంటపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులకు, ట్రాన్స్ జెండర్లకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలు రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులను సముదాయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని పోస్టుమార్టం రిపోర్ట్ తరువాత మృతికి గల కారణాలు తెలుస్తాయని బాధ్యులను వదిలిపెట్టమని సిఐ హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు.

ఆధిపత్యం కోసం నరమేధం ?

తాడిపత్రి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో బధాయి వసూళ్ల, ఏరియా డామినేషన్ కోసం హిజ్రాల మధ్య గత కొంతకాలంగా గ్యాంగ్ వార్ నడుస్తోంది. ఈ వర్గపోరే మల్లిక హత్యకు దారితీసిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. మల్లిక మృతి హత్యా, ఆత్మహత్యా, ప్రమాదమా అనేది అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

నలుగురు పోలీసుల ఉద్యోగాలు ఔట్

హనీ గ్యాంగ్ ముఠా సభ్యులు(ఫైల్)

నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న నగదు

- సిఐ శ్రీహర్షకు సర్వీస్ నుండి తొలగింపు
- ఒక హెడ్, ఇద్దరు కానిస్టేబుళ్ళు డిస్మిస్
- మరో సీఐ డీఐజీకి అటాచ్
- ఓ ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్ళు సస్పెండ్
- హనీ కేసులో సంచలన నిర్ణయం

అనంతపురం క్రైమ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన హనీ ట్రాప్ కేసులో నలుగురు పోలీసు ఉద్యోగాలు ఊడాయి. ఓ ఎస్ఐ తోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. మరో సిఐకి డీఐజీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దందాలో ముఠాగ్యాంగ్ తో సంబంధాలు కలిగి వారికి సంపూర్ణ సహకారాలు అందించడంతో పాటు సెటి ల్మెంట్లు, దందాలకు తెరలేపిన పోలీసు అధికారులు సిబ్బంది పై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. దీంతో అనంత పురం జిల్లాలో పెద్ద దుమారం జరిగింది. ఇందులో రాప్తాడు శ్రీహర్షను, అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్, ఇటుకలపల్లి కానిస్టేబుల్ దేవలా నాయకులు సర్వీసు నుండి పూర్తిగా తొలగించేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. అలాగే అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ రాంబాబు, కానిస్టేబుళ్ల దేవేంద్ర, జయరాం నాయక్ ను పోలీసు అధికారులు సస్పెండ్ చేశారు. అనంతపురం రూరల్ సీఐ శేఖర్‌ను డిఐజికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్రీ టౌన్ సీ ఐ రాజేంద్రనాథ్ యాదవ్ ను విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఆయనను వేకెన్సీ రిజర్వుడుకు పంపారు. ఈ కేసులో ఇప్పటి దాకా 5 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఇప్పటిదాకా బాధితులు ఉండి రాబట్టిన సమాచారం మేరకు నిందితుల నుండి 13 లక్షల రూపాయలతో పాటు, రెండు కత్తులు, ఆరు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. హనీ ట్రాప్ కేసులో పోలీసు శాఖ అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హనీ ట్రాప్ ముఠాను నడిపించిన రంగమ్మ నాయుడుతో

మిగతా 3లో...

రాప్తాడు సీఐ శ్రీ హర్ష

హనీ ట్రాప్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

- సెల్ ఫోన్లు స్వాధీనం

నిందితులను అరెస్టు చేసిన దృశ్యం

హనీ ట్రాప్ కేసులో కీలక సూత్రధారి అయిన రుద్రం పేట మాజీ వైస్ సర్పంచ్ నరేంద్రరెడ్డితో కలిసి ఇద్దరు అరెస్టు అయ్యారు. వారి నుండి 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కోర్టు ఎదుట హాజరు పర చగా రిమాండ్ కు తరలిం చారు. రంగమ్మ నాయుడు చిన్ని,

మిగతా 4 లో...

వైసిపి ఐదేళ్ల పాలనలో బీసీలను ఎంతో అవమానించారు

- వైసీపీ నేతలు బీసీలకు క్షమాపణ చెప్పాలి - బీసీ ప్రజా ప్రతినిధులు తీవ్ర స్థాయిలో మండిపాటు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ప్రజా ప్రతినిధులు

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

ఐదేళ్ల పాలనలో బీసీ నేతలను అత్యంత దారుణంగా అవమానించి, రాజకీయంగా అణచివేసి, అక్రమ కేసులు, నిర్బంధాలతో చిత్రహింసలకు గురిచేసిన నీచ చరిత్ర వైకాపాదేనని తెలుగుదేశం పార్టీ బీసీ ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, అనంతపురం, హిందూపురం ఏంపీలు కాలవ శ్రీనివాసులు, అంబికా లక్ష్మినారాయణ, బీకే పార్థసారథిలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, తెలుగుదేశం పార్టీని నిందించడమే లక్ష్యంగా ఆదివారం అనంతపురంలో వైకాపా ఆధ్వర్యంలో రాయలసీమ బీసీ గళం పేరుతో ఆదివారం అనంతపురంలో సభ నిర్వహించారని మండిపడ్డారు. దశాబ్దాలుగా బలహీన వర్గాలకు అడుగడుగునా అన్యాయం చేస్తున్నవారు, వారి వారసులు సభలో కనిపించారని వారు ఆగ్రహం వ్యక్త పరిచారు. సీమ గడ్డపై బలహీన వర్గాల స్వాతంత్ర్యాన్ని అణిచివేసిన రెడ్లు ముఖ్య అతిథులా..? అంటూ ప్రశ్నించారు. బీసీ సభలో గళం వినిపించిన నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి వాళ్ళు బీసీలను అణచివేసిన దుష్టశక్తులని ఆరోపించారు. ఇలాంటి వాళ్ళ గళం బీసీల గళం ఎలా అవుతుందని మండిపడ్డారు. సభలో బిఆర్ అంబేద్కర్, జ్యోతీబా పూలే పక్కన జగన్, పెద్దిరెడ్డి ఫోటోలు పెట్టి వారికి వారసులు వీళ్ళు అన్నట్లుగా ఆ పార్టీ భావిస్తోందా..? అంటూ నిలదీశారు. అధికారం పోయి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా వీరి ఆలోచనలో ఏమాత్రం మార్పు రాలేదని, అగ్రవర్ణ దురహంకారం తగ్గలేదని ధ్వజమెత్తారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఐదేళ్ల వైకాపా పాలనలో...అధికారంలో ముగ్గురు రెడ్లకి రాష్ట్రాన్ని అప్పచెప్పారని, అధికారం ఉన్నా.. లేకున్నా ఆ పార్టీలో నిండుకున్నది రెడ్ల సామాజిక వర్గమేనని స్పష్టం చేశారు. వైకాపా పాలనలో నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య సహా 76 మంది బీసీ లను హతమార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించారన్నారు. దాంతో దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోవాల్సి వచ్చిందని ఆరోపించారు. దళిత బిడ్డలకు విదేశీ ఉన్నత విద్యను అందించాలని గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన "అంబేద్కర్ విదేశీ విద్య నిధి" పథకానికి అంబేద్కర్ పేరును తొలగించారని, మహత్మ జ్యోతిబా పూలే స్మృతి వనం ఏర్పాటుకు పది ఎకరాల స్థలం కేటాయిస్తే... దాన్ని కూడా రద్దు చేసిన చరిత్ర వైకాపా ప్రభుత్వానిదేనని తీవ్రస్థాయిలో నిరుచుకుపడ్డారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు అంతగా బీసీలపై కక్షగట్టిన పార్టీ నేడు అధికారం చేజారాక మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. బీసీ సబ్ ప్లాన్‌ను జగన్ రద్దు చేస్తే సీఎం చంద్రబాబు సరిచేసి పనిలో ఉన్నారని తెలియజేశారు. అలాగే స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏ ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తుందో..? ఏ పార్టీ వారి రాజకీయ ఎదుగుదలకు, స్వేచ్ఛకు, సమానత్వానికి కృషి చేస్తుందో చర్చించేందుకు రావాలని వైకాపా నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కాలవ సవాల్ విసిరారు. బీసీలను దుర్మార్గంగా అణిచివేస్తున్న సామాజిక వర్గం ఆటలు తెలుగుదేశం ప్రభుత్వంలో సాగవని హితవు పలికారు. తెలుగుదేశం ప్రభుత్వంపై, చంద్రబాబునాయుడు పై బురదజల్లేందుకు రాయలసీమ బీసీ గర్జన సభను నిర్వహించారని ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదినారాయణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ - పెద్ద కొకుంట్లలో అర్జీలు స్వీకరించిన మంత్రి

అర్జీలు తీసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్ద కొకుంట్లలోగల క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తోందన్నారు. ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతోందన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

నగరంలో పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెట్రోల్ పంపును తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం జేఎన్టీయూ ఫిల్లింగ్ స్టేషన్ ను సోమవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేసి.. పలు వివరాలు ఆరా తీసిన అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఎక్కువ మొత్తంలో క్యాన్ లలో, డ్రమ్ లలో తీసుకున్న వారు ఉన్నారా అని ఆరా తీసి అక్కడ విధులలో ఉన్న విలేజ్ రెవెన్యూ అధికారిని అడిగి రిజిస్టర్ లో నమోదు చేశారా అని జిల్లా కలెక్టర్ ఆరా తీయగా.. అలాంటిది ఏమి లేదని తెలిపారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండెంట్ పెట్టిన తర్వాత కంపెనీ నుండి ఆయిల్ నేడు వచ్చిందని డీలర్ ప్రతినిధులు తెలిపారు. కలెక్టర్ బంక్ నందు పెట్రోలు పోయించుకుంటున్న వారితో మాట్లాడగా పెట్రోలు మరియు డీజిల్ దొరకడేమో అని పలువురు ఎక్కువ మొత్తంలో ఫుల్ ట్యాంక్ పెట్టుకుంటున్నామని తెలుపగా కలెక్టర్ సూచిస్తూ ఇలా ప్యానిక్ కొనుగోలు వలన కృత్రిమంగా ఇలాంటి కొరత ఏర్పడుతుందని, స్టాక్ కొరత లేదని సాధారణ కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

పెళ్లి భోజనం తిన్నారు.. 20 మంది విరేచనాలతో మంచంపట్టారు

- పెళ్లి విందు ఆరగించి వాంతులు విరేచనాలతో తల్లడిల్లిన గ్రామం - వెంటనే డిఎం అండ్ హెచ్ఓ పర్యటన
- పాఠశాలలో వైద్య శిభిరం, కొనసాగుతున్న చికిత్స - నియోజకవర్గంలోని డాక్టర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ అక్కడే మకారం

రోగులకు చికిత్సను పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ తహశీల్దార్లు తదితరులు

రోగులకు సెలైన్ ఎక్కిస్తున్న వైద్య సిబ్బంది

అగళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని హనుమనపల్లి గ్రామంలో ఓ పెళ్లి భోజనం ఆరగించి 20 మంది వాంతులు, విరేచనాలతో మంచంపట్టారు. ఈ విషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దరంగ కుమార్తె వివాహానికి బంధుమిత్రులను పిలిచి వివాహం నిర్వహించారు. ఆ పెళ్లిలో విందు భోజనం ఆరగించారు. నిన్న ఉదయం చేసిన అనుపకాయల సాంభారుతో భోజనం తిన్నారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అదేసాంబారులో భోజనం తిన్నారు. ఆ సాంబారు పాచిపోయింది. ఆ సాంబారును ఆరగించడంతో పెళ్లికి వచ్చిన వారు అదే గ్రామానికి చెందిన 20 మందికి వాంతులు, విరేచనాలు కావడంతో హడావుడి భయం మొదలైంది. మొదట ఒకరు అగళికి వచ్చి ఇలా జరిగింది, చికిత్స అందించండి అని ఆసుపత్రికి వెళ్లగా ఈ విషయం బయటపడింది. వెంటనే ఈ విషయాన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందికి తెలియజేశారు. ఆ విషయాన్ని జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మంజువాణి విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన జరిగిన గ్రామంలోని పాఠశాలకు చేరుకుని వారికి అందిస్తున్న చికిత్సను పరిశీలించారు. నియోజకవర్గలోని డాక్టర్లను, సిబ్బందిని అక్కడికి మోహరించి చికిత్స అందించారు. సెలెన్ బాటిల్స్‌ను అందించడం, ఓఆర్ఎస్ పాకెట్లను అందించడం, మాత్రలు ఇవ్వడంతో కొద్దికొద్దిగా రికవరీ మొదలైందని సిబ్బంది డిఎం అండ్ హెచ్ఓకు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ మంజువాణి మాట్లాడుతూ.. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచినీటిని సేవించాలని తెలపడంతోపాటు ప్రత్యేకంగా ఉదయం, రాత్రి మూడురోజులపాటు చికిత్స అందించడానికి ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లతో ఓ టీంను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన టీంలో ఉన్నవారు సదరు అనారోగ్యానికి గురైన వారికి సక్రమంగా వైద్యం అందించాలని, ఒకవేళ గైర్హాజరైతే అప్పటికప్పుడే షోకాజ్‌నోటీసులు ఇస్తామ న్నారు. 108వాహనాన్ని సైతం అక్కడే ఉంచారు. గ్రామంలో శానిటేషన్ పనులు కొనసాగిస్తున్నారు. ఈ వైద్య శిభిరంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డా.రవి, తహశీల్దారు సుబ్బారావు, మరో ఇద్దరు డాక్టర్లు కిరణ్ నాయక్, సూపర్‌వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుందరయ్య, సుబ్బయ్య, మంజుళ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, కార్యదర్శి రాజు నాయక్, ఎంపిడిఓ గంగాధర్, డిప్యూటీ ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్, ఆశావర్కర్లు ఉన్నారు.

తాడిపత్రిలో జంట హత్యల కలకలం

- మోటర్‌సైకిల్ తాళం కింద వేశాడని అబ్దుల్ అనే వ్యక్తిని హత్య చేసిన స్నేహితులు - మల్లిక అనే హిజ్రాను హత్య చేసి రైల్వే పట్టాలపై పడవేసిన వైనం
- మల్లికది హత్య లేక ఆత్మహత్య అన్న కోణంలో రైల్వే పోలీసుల దర్యాప్తు - జంట హత్యలు శాంతిభద్రతల వైఫల్యం అన్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

హత్యకు గురైన అబ్దుల్

అబ్దుల్ (ఫైల్‌ఫోటో)

ఆందోళన చేస్తున్న హిజ్రాలు, మృతి చెందిన హిజ్రా మల్లిక (ఫైల్‌ఫోటో)

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

తాడిపత్రిలో జంట హత్యలు కలకలం రేపాయి. మోటర్‌సైకిల్ తాళం కోసం అబ్దుల్‌బాషా అనే యువకున్ని తోటి స్నేహితులే హత్య చేయగా, హిజ్రాల ఆధిపత్యం కోసం ఒక వర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న మల్లిక అనే హిజ్రాను శిరీష అనే హిజ్రాతో పాటు మరికొంతమంది కలిసి కిడ్నాప్ చేసి చల్లవారిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలపై పడవేశారని పోలీసులు భావిస్తున్నారు. మల్లికను హత్య చేశారా లేక ఆత్మహత్య చేసుకుందా అన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డపాలెంలో వైఎస్ఆర్‌సిపి నాయకుడు పెయింటర్ బాష కుమారుడు దూదేకుల అబ్దుల్‌బాష (28) అనే యువకున్ని పాతకక్షలతో మోటర్‌సైకిల్ తాళం కింద వేశాడన్న ఘర్షణ కారణంగా అతని స్నేహితులు కార్తీక్, బాషలు దారుణంగా కత్తులతో పొడిచి, రాళ్లతో కొట్టి హత్య చేసిన వైనం సోమవారం చోటు చేసుకుంది. అబ్దుల్ తన భార్యతో కలిసి ఏటిగడ్డపాలెంలో నివసించేవారు. గత కొన్ని రోజుల క్రితం అబ్దుల్ స్నేహితులతో మోటార్‌సైకిల్ తాళం కింద పడవేసిన ఘటనలో ఘర్షణ చోటుచేసుకుంది. అబ్దుల్ స్నేహితులు తిరిగి మోటార్‌సైకిల్ తాళం కింద పడి వేయడంతో ఘర్షణ పడ్డారు. మద్యం మత్తులో స్నేహితులు కత్తులు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేయడంతో అబ్దుల్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి

మిగతా 3లో...

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చెరువులకు నీళ్లు: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- నీటిని విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపిన పరిటాల శ్రీరామ్

జల హారతి ఇచ్చి మారాల రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల శ్రీరామ్‌లు

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరు అందిస్తున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండల పరిధిలో ఉన్న జిల్లేడుబండ, గుంజేపల్లి చెరువులకు బుక్క పట్నం మండలంలోని మారాల రిజర్వాయర్ ద్వారా సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గ పరిధిలో

మిగతా 3లో...

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఇంధన కొరత లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంయుక్తంగా హెచ్చరించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ తో కలిసి పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లాలో పెట్రోలు, డీజిల్ సరఫరాపై పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని 102 పెట్రోల్ డీజిల్ బొట్లెట్లలో ఇంధన కొరత లేదని దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఆయిల్ కంపెనీల నుండి సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, తగిన చర్యలు తీసుకున్నామన్నారు. కొరత ఉందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని, పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల వద్ద రద్దీని క్రమబద్ధీకరించడానికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ఆకస్మిక డిమాండ్ వల్ల కొన్ని చోట్ల వదులుగా (లూజ్) పెట్రోల్ అమ్మకాలపై మరియు పరిమాణంపై స్వల్ప పరిమితులు విధించడం జరిగిందన్నారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు లేదా ఫిర్యాదులు ఉంటే కలెక్టరేట్‌లోని జాయింట్ కంట్రోల్ రూమ్ (08555 288566)ను సంప్రదించవచ్చన్నారు.

02ATP27_02ATP27.qxd 27-04-2026 PM 10:34 Page 1

29న ఉచిత వైద్య శిబిరం

హిందూపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని బెంగళూరు రోడ్డు సూగూరు క్రాస్ మారుతి నగర్ లే ఔట్ వద్ద జనప్రియ క్లినిక్‌లో బెంగళూరు బాప్టిస్ట్ హాస్పిటల్‌వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్యామ్ తెలిపారు. అంగ వైకల్యంతో భాధపడుతున్న చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు, మందులు అందివ్వడం జరుగుతుందన్నారు. పక్షవాతంతో భాధపడుతున్నవారికి, కంటికి సంబంధించిన స్క్రీనింగ్ ట్రీట్మెంట్, సర్జరీబాప్టిస్ట్‌హాస్పిటల్ వారిచే ఉచితముగా జరిపించబడునని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 1:30 వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. చికిత్స కొరకు సంప్రదించి ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌కార్డు ఒరిజినల్ తీసుకొని రావాల్సిందిగా కోరారు. ఫోన్ నెంబర్: 6309194900 కు సంప్రదించాలని సూచించారు.

ప్రమాదానికి ఆహ్వానం పలుకుతున్న నిర్లక్ష్యం

కణేకల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

కూలడానికి సిద్ధమైన విద్యుత్ స్తంభం

మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ప్రమాదకర పరిస్థితి నెలకొంది. గ్రామంలోని సెకండ్ బస్టాప్ సమీపంలో ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ స్తంభం కింది భాగం పూర్తిగా దెబ్బతిని ఎప్పుడైనా కూలిపోయే స్థితిలో ఉన్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఆ స్తంభం మరో సపోర్ట్ స్తంభం ఆధారంగా మాత్రమే నిలబడి ఉన్న దృశ్యం కనిపిస్తోంది. ఈ పరిస్థితిలో చిన్న గాలి వాన వచ్చినా స్తంభం కూలిపోవచ్చనే భయం వ్యక్తమవుతోంది. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజల విమర్శలకు దారితీస్తోంది. ఇది పర్యవేక్షణలోపమా? లేక బాధ్యతారాహిత్యమా? అనిగ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈమార్గంలో ప్రతిరోజూ విద్యార్థులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గాలివానలు వేగంగా వీస్తే స్తంభం కూలిపోవడం ఖాయంఅనేభయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులుస్పందించి ప్రమాదకరంగాఉన్న ఈవిద్యుత్‌స్తంభాన్ని వెంటనేతొలగించి కొత్తస్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఎప్పుడైనా జరిగే ప్రమాదానికి బాధ్యత ఎవరు వహిస్తారు? అనే ప్రశ్న నిలుస్తోంది.

ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ లెక్కిస్తున్న భక్తులు

ప్రసిద్ధి చెందిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో ఈవో నరసింహారెడ్డి, ఎంపీటీసీ గంగాధర, ఆలయ భక్తమండలి సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. సోమవారం డి.హిరెహాళ్ మండలం మురడి ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలు 9 నెలల కాలంకు సంబంధించిన కుండి సొమ్మును లెక్కించారు. స్వామివారి హుండి ఆదాయం రూ. 11,49,854 లక్షలు వచ్చిందని హుండీ లెక్కింపు ప్రక్రియ అధికారులు, గ్రామ ప్రజలు, స్వామి వారి భక్తుల సమక్షంలో చేపట్టడం జరిగిందని ఈవో చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో వి.దేవదాస్, ప్రధానార్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ , మాజీ సర్పంచ్ గంగన్న, మురడి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది జితేంద్ర, రామాంజనేయులు, పంచాయతీ సెక్రటరీ సోమనాథ్, రెవెన్యూ సిబ్బంది, హిరేహాల్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగన్నతో పాటు గ్రామ ప్రజలు హాజరై హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించారు.

పెట్రోల్ బంకులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ వసంత బాబు

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

సామాన్య ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు అవసరమైన స్టాకు అందుబాటులో ఉన్నాయి

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పెట్రోలు బంకులు పరిశీలిస్తున్న ఆర్డీవో వసంత బాబు

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ కొరత పై వస్తున్న వార్తల నేపథ్యంలో ఆర్డీవో వసంత బాబు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు పెట్రోల్ బంకులను సందర్శించి ఇంధన నిల్వలు, విక్రయ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. వినియోగదారులను కావాలనే ఇబ్బంది పెట్టే చర్యలను అసలు సహించ బోమన్నారు. డివిజన్ పరిధిలో ఇంధనం తగినంతగా అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రెండు పెట్రోల్ బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ కొరత ఉన్నప్పటికీ, అది మధ్యాహ్నానికి సరిచేయబడుతుందని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా ఇంధన సరఫరా కొనసాగుతోందని వివరించారు. డివిజన్ పరిధిలో మొత్తం 46 ఫ్యూయల్ స్టేషన్లు పనిచేస్తున్నాయని, వాటిలో ఐఓసీఎల్-22, హెచ్‌పీసీఎల్-17, బీపీసీఎల్-3, నయారా-2 స్టేషన్లు ఉన్నట్లు తెలిపారు. మండలాల వారీగా బెలుగుప్ప (7), బొమ్మనహాళ్ (2), బ్రహ్మసముద్రం (1), డి.హీరేహాల్ (6), గుమ్మగట్ట (1), కళ్యాణదుర్గం (8), కంబదూర్ (6), కణేకల్ (6), కుందుర్పి (1), రాయదుర్గం (7), శెట్టూరు (1) ప్రాంతాల్లో స్టేషన్లు కొనసాగుతున్నాయి. ఇంధన సరఫరాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కోసం ప్రతి రిటైల్ అవుట్‌లెట్ వద్ద వీఆర్‌ఓలను నియమించి 24 గంటల నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బల్క్‌గా ఇంధనం కొనుగోలు చేసే వ్యక్తులు, సంస్థలపై ప్రత్యేకంగా రుంచి అవసరమైన నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి సారు!

కంబదూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు విన్నవిస్తున్న మహిళలు

కంబదూరు మండల కేంద్రం లోని మారెమ్మ గుడి కాలనిలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. ఈ సమస్యతో కాలనీ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం కాలనీకి చెందిన మహిళలు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి సమస్యను ఎంపీడీవో సూర్యనారాయణకు వివరించారు. రోజువారీ అవసరాలకు సరిపడా తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో సూర్యనారాయణ , డిప్యూటీ ఎంపీడీవో లీలావతి క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కంబదూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహశీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి న్యాయం చేస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యు.ఎస్.రాజుకు కేసరి, సుశీల్ చందర్ సేవా రత్న మెమోరియల్ అవార్డు

పుట్టపర్తి (కల్చరల్), ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా సత్కారమందుకుంటున్న యు.ఎస్.రాజు దృశ్యం

ప్రముఖ సినీ నటుడు సుమన్‌కు గత40 సంవత్సరాల నుండి వీరాభిమానులుగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి అందిస్తున్న కేసరి సుశీల్ చందర్ సేవా రత్న అవార్డును 2025 సంవత్సరానికి గాను పుట్టపర్తి చెందిన ఉపేంద్రం షణ్ముఖ రాజుకు అందించారు. ఈ మేరకు నెల్లూరు పట్టణం నందు ఆల్ ఇండియా సుమన్ యువ సేన అధ్యక్షులు ఎస్.కె. రషీద్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమం నందు యు.ఎస్.రాజును తమ అభిమాన హీరో సుమన్ చేతుల మీదుగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి వివిధ సేవలు అందిస్తున్న అభిమానులను సత్కరించడం జరుగుతొందని తెలియజేశారు. హీరో సుమన్ వెంకటేశ్వర స్వామి పాత్రలో నటించిన అన్నమయ్య చిత్రాన్ని స్వయంగా భగవాన్ సత్య సాయి బాబా వీక్షించి ఆశీస్సులు అందించారని, అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ ఢిల్లీలోని రాజ్ భవన్ కు సుమన్ ను పిలిపించుకొని చిత్రాన్ని వీక్షించి సత్కరించడాన్నీ అద్వితీయ క్షణాలుగా నెమరు వేసుకున్నారు.

ఆనిమేటర్ భార్య రంజిత మృతి

నివాళి అర్పించి ఆర్థిక సహాయం అందించిన టిడిపి నేతలు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని మామదూరులో వెలుగు యానిమేటర్ రంజిత్ భార్య మమత అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని యంయల్ఎ ఆదేశాలమేరకు మండలకన్వీనర్ పాలబండ్లశ్రీరాములుఆదేశాల మేరకు పాలవెంకటాపురం మెలుగుదేశం పార్టీ నేతలు మమత పార్థివ దేహానికి పూలమాలావేసి నివాళి అర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులకుతమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తూ వారికి 10,000 ఆర్థికసాయం అందజేసి పార్టీ కార్యకర్తలకు, సేవా రంగంలో ఉన్నవారికి అండగా ఉంటాంఅని టీడీపీ నేతలుతెలియ చేశారు. యానిమేటర్‌గా మండలంలో సేవలు అందిస్తున్న రంజిత్ కుటుంబానికి ఈ కష్టం కలచివేసిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల వెంకటాపురం టిడిపి నాయకులు, 5000/మరియు ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర 5000/ అందించి తన ఉదారతను చాటుకున్నారు. కష్టకాలంలో రంజిత్ కుటుంబానికి పార్టీ , నాయకులు అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలవెంకటాపురం టీడీపీ నాయకులు, లోకేష్ రెడ్డి, జనార్దన్, అమరేష్, శివ యాదవ్, తిమ్మారెడ్డి, లింగారెడ్డి, వీరేష్, పాతన్న, ముకన్నా, వీరన్న, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కరణం రామానందన్

లేపాక్షి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రామానందన్ దంపతులను సత్కరించిన దృశ్యం

లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి, వీరభద్రస్వామి, పాపనాశేశ్వరస్వామికి రమామణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరణం రామానందన్ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా రామానందన్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రామానందన్ దంపతులను సత్కరించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్ డెనిమ్ యాజమాన్యం రూ.60 వేలు ఆర్థిక సాయం

లేపాక్షి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని బిసలమానే పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ నెల రోజుల క్రితం మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు ఓ కుమార్తె వుంది. ఇంటి పెద్దదిక్కుగా వున్న సత్యనారాయణ మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంది. విషయాన్ని సర్ డెనిమ్ యాజమాన్యానికి తెలిపిన వెంటనే యూనిట్ ఇన్‌చార్జ్ కుల్విందర్ సోమవారం మృతుని భార్యకు 60 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కృష్ణారెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

గుత్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కాలనీ వాసులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న కాలనీవాసులు సమీపంలో ఏర్పాటు చేయాలన్న కంపోస్ట్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి యోజన పథకం మేరకు 650మందికిపైగా ఆప్రాంతంలో నివాసాలుఏర్పాటు చేసుకున్నామన్నారు. అయితే ప్రభుత్వం నూతనంగా కాలనీ పరిసర ప్రాంతాలలో మానవ వ్యర్థాల శుద్ధికరణ కేంద్రం ఏర్పాటు చేస్తోందని, తద్వారా తాము వ్యాధుల బారిన పడుతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తక్షణం కంపోస్ట్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. లేనిపక్షంలో న్యాయపరంగా పోరాటం చేస్తామని కాలనీవాసులు తేల్చి చెప్పారు.

వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం

- అధిక సంఖ్యలో మొక్కలు తీర్చుకున్న భక్తులు

రథోత్సవం దృశ్యం

బెలుగుప్ప ఏప్రిల్ 27 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ పరా భవ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామివారి ఆరాధన మరియు రథోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 7:15 గంటలకు గంగపూజ 8:15 ప్రధానకలశ స్థాపన, నవగ్రహ పూజ, రథంగా ప్రకరణ హోమము, రథ బలి, పూర్ణాహుతి పూజా కార్యక్రమం నిర్వహించారు, 12 గంటల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం (నారాయణ సేవ) నిర్వహించారు, మధ్యాహ్నం3:45 నిమిషాలకు అశేష భక్త జనుల మధ్య (మండల లోని ఇతర గ్రామాల భక్తులు, ప్రక్క రాష్ట్రం కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో) మేళ తాళాలతో, డ్రమ్స్ తో, తప్పెట్లతో, రథమునకు రకరకాల పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాలను ఆ రథంలో ఉంచి శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి మొక్కలు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ పీఠాధిపతులు శ్రీ ఈశ్వర స్వామి ఆధ్వర్యంలో స్వామివారి భక్తులు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వడదెబ్బ పై జాగ్రత్తలు పాటించండి డాక్టర్ ప్రియాంక

వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వేసవి కాలంలో వడదెబ్బ పై జాగ్రత్తలు పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి ఉపాధి హామీ పథకం లో భాగంగా సోమవారం కాలువ గట్టున పనిచేసే చోటుకు వెళ్లి ఉపాధి హామీ పథకం కూలీలకు డాక్టర్ ప్రియాంక ఆదేశాల ప్రకారంవడదెబ్బపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా వడదెబ్బపై అవగాహనపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ, ముఖ్యంగా 65 సంవత్సరములు పైబడిన వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, ఎండలో తిరగకుండా జాగ్రత్త పాటించాలని వివరించడం జరిగినది. ఉదయం 10 గంటల తర్వాత, సాయంత్రము 4 లోపల ఎండలో తిరగరాదు అని. తెలియజేయడం జరిగినది. ఒకవేళ ఎండలో వెళ్లవలసి వస్తే తలపై టోపీలేక టవాలు, కాళ్లకు చెప్పులు వేసుకుని వెళ్ళవలెను. తరచూ నీరుత్రాగవలెను. మజ్జిగ, టెంకాయ, నీరు తీసుకోవలెను. వీళిళీ పాకెట్స్ పంపిణీచేసి అవి ఏవిధంగా ఉపయోగించుకోవాలి ప్రజలకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ ఈవో విజయ్ కుమార్, సూపర్వైజర్ వెంకటరమణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, హెల్త్ అసిస్టెంట్ గోవిందు, ఆశ వర్కర్ కవిత, గ్రామ ప్రజలు వర్కర్స్ పాల్గొన్నారు

తేమ తక్కువ ఉన్న....పొడి నేలల్లో దిగుబడి వచ్చే పంటలే సాగు చేద్దాం

- ప్రకృతి వ్యవసాయంపైన....పిఎండిఎస్, ఏటీఎం పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

- వానవోలులో రెండు రోజుల శిక్షణ తరగతుల్లో...మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్‌నాయక్

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గోరంట్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

గోరంట్ల మండలం వానవోలు గ్రామంలోని శంకర్ అనే రైతు పొలంలో వ్యవసాయ సిబ్బంది, జెడ్‌పిఎన్ఎఫ్ సిబ్బందికి రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమంతో పాటు డెమో స్టేషన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి బి.శంకర్‌నాయక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏఓ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఎలినో ప్రభావం వల్ల రాబోయే సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని అనే ఉద్దేశ్యంతో అతి తక్కువ వర్షపాతంలో కూడా పిఎండిఎస్ అనే విధానాన్ని ఉపయోగించి మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈ పిఎండిఎస్ విధానంలో కొద్ది నీళ్లతో 20 నుండి 30 రకాల వివిధ విత్తనాలు వేసుకొని ఆపైన అంతో ఇంతో వర్షపాతం నమోదైనప్పుడు పొడి నేలలో వేసినటువంటి విత్తనాలు వెంటనే మొలకెత్తి రైతులకు ప్రతినెల రాబడి ఉండేటట్లుగా పిఎండిఎస్ విధానంలో వేసిన వివిధ పంటల నుండి ఆర్థిక లాభాలు కలుగుతాయన్నారు. ఈ పద్ధతిలో ఎటువంటి రసాయన పురుగుమందులు అవసరం లేకుండా కేవలం ద్రవ జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతంలతో ప్రకృతి వ్యవసాయం చేసుకున్నట్లయితే ఎటువంటి చీడపీడలు కూడా ఆశించకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ఈ విధానంలో ప్రతి చదరపు మీటరుకు రెండు అడుగుల పొడవున ఏర్పాటు చేసి ఆ పాదులలో పాదులకి తూర్పు పడమర మరియు ఉత్తరం దక్షిణం దిక్కులలో నాలుగు మూలాలైన ఈశాన్య వాయువు ఆగ్నేయ నైరుతి మూలాలలో నాలుగు రకాల వంటి విత్తనాలు వేసుకొని పాదుల మధ్యలో మిగిలిన విత్తనాలు వేసుకున్నట్లయితే దాదాపు 20 నుండి 30 రకాల విత్తనాలు వేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఎన్ఎఫ్‌సి రవీంద్ర మాట్లాడుతూ ఘన జీవామృతం తయారీ విధానం దాని యొక్క ఉపయోగాలు మరియు ఘనజీవామృతం తయారీ విధానము ఉపయోగాలు గురించి వివరించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందడంతో పాటు చీడపీడ నివారణ మార్గాలు భూసారం పెంపకం నేల కోత నివారణ, పశుగ్రాస పెంపకం వంటి రకరకాల లాభాలను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్, ఎన్ఎఫ్సీ ప్రసాద్, రైతు సేవా సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

-మంత్రిను ఆహ్వానించిన ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి

-రథోత్సవంలో పాల్గొంటానన్న మంత్రి పయ్యావుల కేశవ్

-భక్తులకు సౌకర్యాల కల్పనపై ఈవోకు పలు ఆదేశాలు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఈనెల 28వ తేదీ నుండి మే 9వ తేదీ వరకు జరిగే పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు కోరారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన వారు ఈ మేరకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించి శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మహా రథోత్సవం రోజు తప్పకుండాహాజరై స్వామివారికి దర్శించుకుంటానన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, ఇతరత్రా మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వేసవిను దృష్టిలో ఉంచుకొని భక్తులకు సంవృద్ధిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎక్కువ సంఖ్యలో ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, శ్రీవారి భక్తులు సైతం తాగునీటి సరఫరాలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మీనుగ రామకృష్ణ, ధనుంజయ ఆచారి, ఇంద్రావతి సుధాకర్, ఆలయ అర్చకులు ద్వారకనాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాలు

-నేడు ఆమిద్యాల నుండి పెన్నహోబిళం చేరనున్న ఉత్సవ విగ్రహాలు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి మంగళవారం (నేటి) నుండి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలు 12 రోజుల పాటు మే నెల 9వ తేది అష్టమి వరకు జరుగనుండగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, సభ్యుల పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు జరిగాయి. ఇప్పటికే ఉత్తర ద్వారంవద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఉగ్రనరసింహుడు, హిరణ్యకసిపుడు, ప్రహల్లాదుడు విగ్రహాలతోపాటు ఆలయానికి నూతన రంగులు వేయించారు. ఆలయ పరిసరాలను శుభ్రంచేసి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 28న మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామం నుండి శ్రీవారి ఉత్సవమూర్తులను పెన్నహోబిళం తీసుకురావడంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. 29న ఉదయం ధ్వజారోహణం, రాత్రి ప్రాకారోత్సవం జరుగనుంది. 30న ఉదయం సింహ వాహనోత్సవం, సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం, మే 1న ఉదయం గోవాహనోత్సవం, సాయంత్రం శేషవాహనోత్సవం, 2న సాయంత్రం హంసవాహనోత్సవం, 3న సాయంత్రం హనుమంత వాహనోత్సవం జరుగనుంది. 4న సాయంత్రం గరుడ వాహనోత్సవం, అనంతరం రాత్రి 8 గంటలకు కళ్యాణోత్సవం జరుగనుంది. 5న ఉదయం సూర్యప్రభ, సాయంత్రం ఐరావత వాహనోత్సవాలు జరుగనున్నాయి. 6న ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మడుగుతేరు, సాయంత్రం 4 గంటలకు బ్రహ్మ రథోత్సవం జరుగనుంది. 7న సాయంత్రం అశ్వవాహనం, 8న సాయంత్రం ధ్వజా అవరోహణం, రాత్రి శయనోత్సవం, 9న ఉత్సవ విగ్రహాలు పెన్నహోబిళం నుండి ఆమిద్యాలకు తరలి వెళ్లడంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించండి ఎస్ఐ నరసింహుడు

రొళ్ల ఏప్రిల్ 27(ప్రభాత వార్త):

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజలు తీర్థ యాత్రలు, వేసవి విహార యాత్రలకు వెళ్లే సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలకు అడ్డుకట్ట వేయొచ్చని రొళ్ల ఎస్ఐ నరసింహుడు పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని బాజయ్యనపాళ్య గ్రామంలో పలు బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు, ప్రయాణికులకు పోలీసు శాఖ ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. గ్రామంలో గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో మెలగాలన్నారు. అలాగే అసాంఘిక కార్యకల్పాలను పాల్పడవద్దని సూచనలు చేశారు. మైనర్ యువతులను మోసగిస్తే పోక్స్ కేసు నమోదు చేస్తామన్నారు. 20 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే చోరీలపై ప్రజలకు వివరించారు ఇళ్లల్లో వృద్ధులు, చిన్నారులను విడిచిపెట్టి బయటకు వెళ్లడం వల్ల మాటు వేసిన దొంగలు గమనించి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. దీన్ని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. చోరీల నియంత్రణకు పలు సూచనలు చేశారు. ఇళ్లకు తాళం వేసి సొంత గ్రామాలకు లేదా వ్యక్తిగత అవసరాల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచి వెళ్లకూడదన్నారు. పరిసరాల్లో, వీధుల్లో కచ్చితంగా నిఘా కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసరమైతే ఇరుగు, పొరుగు వారిని గమనిస్తూ ఉండమని చెప్పాలన్నారు. ఉక్కబోత దృష్టిలో ఇంటి బయట, మిద్దెలపై పడుకొనేటప్పుడు ఇంట్లో వున్న విలువైన వస్తువులపై తగు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. అశ్రద్ధతో ఊళ్లకు వెళ్లే సమయంలో తాళాలను పూల కుండీల్లో, మ్యాట్స్ కింద, చెప్పుల స్టాండ్లో పెట్టకూడదన్నారు. వాహనాలు పార్క్ చేసేటప్పుడు వీలైనంత మేరకు నిఘా ఉన్నచోట పార్క్ చేసేందుకు ఏర్పాటు చేసుకొని కచ్చితంగా హ్యాండిల్ లాక్ చేసి వెళ్లాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్టు గుర్తిస్తే తక్షణమే పోలీసుస్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కచ్చితంగా జాగ్రత్తలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

బీసీల గురించి మాట్లాడే అర్హత వైసిపి నేతలకు లేదు

- టీడీపీ జిల్లా నేతలు పూల నాగరాజు, వెంకట శివుడు యాదవ్, స్వప్న

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

బీసీల గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, డైరెక్టర్లు టిడిపి నాయకులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పూలనాగరాజు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా టిడిపి జిల్లా నేతలు మాట్లాడుతూ.. కేవలం కూటం ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని గారిని విమర్శించడానికి ఈ సభను ఏర్పాటు చేశారన్నారు. బీసీలకు చట్టసభలలో అధిక ప్రాధాన్యత వచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీలోనే అని తెలియజేశారు. చేనేతలకు విద్యుత్తులో రైతులు అందించమన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లలో అధిక ప్రాధాన్యతను తెలుగుదేశం పార్టీ ఇచ్చిందన్నారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసిపి ఇలాంటి కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల చరిత్రలో బీసీలకు అనేక పదవులు అందించిందన్నారు. అసలు బడుగు బలహీన వర్గాలకు గత ఐదేళ్ళలలో ఎవరెవరు అడుగడుగునా అన్యాయం చేశారో వారే నిన్నటి సభలో వారే కనిపించా రన్నారు. బడుగు బలహీనవర్గాలకు స్వాతంత్ర్యాన్ని రాయలసీమలో అణగదొక్కినవారు నిన్న జరిగిన సభలో అతిథులుగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిమెంట్ పోలన్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి జిల్లా నేతలు

పెట్రోల్ సరఫరాపై వినియోగదారులు అపోహ పడొద్దు - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లాలో డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా, ప్రస్తుత పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఇక విలేకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆందోళన అవసరం లేదు.. ఎవరూ ప్యానిక్ అవ్వవద్దనీ జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో సాధారణంగా రోజువారీ పెట్రోల్ విక్రయాలు 257 కిలోలీటర్లు ఉండగా, శనివారం నాటికి అది 466 కిలోలీటర్లకు చేరింది. డీజిల్ రోజువారి సగటు విక్రయాలు 383 కిలోలీటర్ల నుండి 611 కిలోలీటర్లకు పెరిగాయి.. పెట్రోల్ బంక్ అవుట్ లెట్ల నందు స్టాక్ ఉండి వినియోగదారులకు సరఫరా చేయకుంటే సంబంధిత బంకులపై కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో 211 అవుట్ లెట్లలో 7 గత కొంతకాలంగా పనిచేయడం లేదు. మిగిలిన 204 ఔట్లెట్లో 16 అవుట్ లెట్లలో ఇంధనం డ్రైడ్ అవుట్ అయ్యి సప్లయి లేదు.. 8 నుండి 10 గంటల్లోపు కంపెనీ అవుట్ లెట్ల నుంచి నిల్వలు పునరుద్ధరించబ డతాయి.. ప్రజలు, వినియోగదారులు ప్యానిక్ అవ్వవద్దు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని బ్లాక్ మార్కెట్ కి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు, టోల్ ఫ్రీ నంబర్ల వివరాలు. సీసీ నెంబర్ 8500292992, 08554220009, 18004258804, 08554234122, 08554231722, 08554239822 ప్రజలు మరియు మీడియా వారు క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతు న్నట్లు గమనిస్తే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు..

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

చిన్నారిపై అత్యాచార యత్నం చేసిన నింధితున్ని కఠినంగా శిక్షించాలి - యూజెఏసి నాయకులు

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలో చంద్రబాబునాయుడు కాలనీలో నాలుగు రోజుల క్రితం శుక్రవారం మనవరాలు వయసు ఉన్న బాలికపైన 65 ఏళ్ల ఖాజా హుస్సేన్ అత్యాచార యత్నానికి పాల్పడిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని యూజెఏసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా భార్య పిల్లలకు దూరంగా ఉంటున్న ఖాజా హుస్సేన్ కుటుంబ విలువలు తెలియని మూర్ఖుడు. ఈ సంఘటన సభ్యసమాజంలో తలదించుకొనేలా ఉంది కావున అతను సమాజంలో ఉండడానికి అనర్హుడు. అత్యాచార యత్నం ఘటన తర్వాత కాలనీ వాసులు దేహశుద్ధి చేసి కఠినంగా శిక్షించారు. చంద్రబాబు నాయుడు కాలనీ ప్రజలకు అభినందనలు. యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కులము మతము చూడదు బాధితుల తరఫున, న్యాయం పక్షానా నిలబడుతుంది. పోలీసులు ఎట్టకేలకు నిందితున్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచారు. ఖాజా హుస్సేన్‌కు ఇదివరకు ఇటువంటి ఆరోపణలు ఉన్నాయి. చిన్నఎ ిల్లలు మహిళల పైన జరుగుతున్న అఘాయి త్యాలు అత్యాచారాలు వీటన్నింటి పైన యూజెఏసి గట్టిగా నిలబడు తుంది. మహిళల సున్నితమైన అంశం మా దృష్టికి వచ్చిన తర్వాత విచారించి సమగ్రమైన సమాచారం సేకరించి చట్టపరం గా శిక్షించాలని అధికారు లను డిమాండ్ చేస్తుంది. ఈ విషయాలలో మతము కులము వయస్సు ఇవన్నీ చూడము. ఎంతటి వారైనా వదలం జస్టిస్ న్యాయం కొరకు చివరి వరకు ఉంటాము. ఈ కార్యక్రమంలో యుజెఎసి నాయకులు బాబాషా, మాజీ మేయర్ వసీం, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, జెఎం బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూజెఏసి నాయకులు

బిజెపి నుండి ముగ్గురు తొలగింపు - హనీ ట్రాప్ ఎఫెక్ట్

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త బిజెపి పార్టీ నుండి మహిళలను తొలగించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు. సంచలనం రేకెత్తించిన హాని ట్రాప్ కేసులో బిజెపి పార్టీ సభ్యులైన చంద్రకళ మల్లేశ్వరి అనంత కుమారిలు నిందితులుగా ఉన్నారు. వీరి ముగ్గురిని పార్టీ నుండి తొలగించినట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం మేరకు వీరి ముగ్గురిపై చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు.

అత్యాచారాయత్నానికి పాల్పడిన వృద్ధుడిపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త అనంతపురం మండలం, రుద్రంపేట పంచాయతీ పరిధిలో చంద్రబాబు నాయుడు కాలనీలో బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన ఖాజా హుస్సేన్ ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకీల్ షఫీ డిమాండ్ చేశారు. అత్యాచార యత్నం ఘటన తర్వాత కాలనీ వాసులు కఠినంగా శిక్షించారని, అవమానపరిచారన్నారు. చంద్రబాబు నాయుడు కాలనీ ప్రజలకు అభినందనలు తెలిపారు. పోలీసులు వెంటనే నిందితున్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచారు. పోలీసులు విచారించి నేరస్తుని కి చట్టపరంగా శిక్షించాలని అధికారులను డిమాండ్ చేశారు.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని కలిసిన నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్

నూతన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త అనంతపురం జిల్లాకి నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ సోమవారం విచ్చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలతో దాదాపు ఏడాది పాటు ఆయన జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా వివిధ శాఖల పనితీరు గురించి శిక్షణ తీసుకుంటారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకి చెందినవారు. విద్యాభ్యాసం : బిటెక్, ఐఐటి వారణాసి. 2025 ఐ.ఏ.ఎస్ బ్యాచ్. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఫేస్1 శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు విచ్చేశారు.

3Oమధ్యంతర భృతి ప్రకటించాలి...

- ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు..

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య మలిదశ పోరాటంలో భాగంగా 2026 ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ నందు రాష్ట్ర స్థాయిలో రిలే నిరాహార దీక్షలు జరపాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ప్రధాన డిమాండ్లు అయిన 12వ వేతన సవరణ సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి, 30 మధ్యంతర భృతి ప్రకటించాలి, పంచాయితీ రాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో వున్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలి, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలి, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలి. 72, 73, 74 జీవోలు అమలు చేయాలి, సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పలు డిమాండ్లను చేశారు. డిమాండ్ల సాధనకై నేడు మొదటి రోజు నిరాహార దీక్ష విజయవంతమైంది. రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2 ఏళ్ళు కావస్తున్నా ఇచ్చిన హామీలు నీటిపై రాతలు గానే వున్నాయని, మా డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని తెలిపారు.

వేసవి సెలవుల్లో సైన్స్ సెంటర్ సందర్శించి.. విజ్ఞానాన్ని పెంపొదించండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జిల్లా సైన్స్ కేంద్రాన్ని సందర్శించి పిల్లల్లో విజ్ఞాన శాస్త్రంపట్ల ఆసక్తిని పెంపొందించపజేయాలని డిఇఒ ప్రసాద్‌బాబు, జిల్లా సైన్స్ కేంద్రం అధికారి బాలమురళీ కృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉదయం9 నుంచి 11 గంటల వరకు మే ఒకటి నుంచి 15 వరకు ఈ ఉచిత విశ్లేషణా తరగతులు నిర్వహించబడుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 8985934531లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులను ఒత్తిడి లేని ప్రశాంతమైన వాతావరణంలో ఎదగనివ్వాలి

- ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత చిరంజీవి రెడ్డి.

అనంతపురం సిటీ ఏప్రిల్ 27.ప్రభాత వార్త. విద్యార్థులను ఎటువంటి ఒత్తిడి లేని ప్రశాంతమైన వాతావరణంలో వారి తల్లిదండ్రులు ఎదగనివ్వా లని ఎరా పాఠశాలల అధినేత కానంపల్లి చిరంజీవి రెడ్డి సూచించారు. నగర సమీపంలోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవాలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విద్యాసంస్థల అధినేత చిరంజీవి రెడ్డి, సుశీలరెడ్డి, పాఠశాల చైర్మన్ అరుణ్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ వినూత్న రెడ్డి ప్రిన్సిపాల్ ప్రత్యుష గాయిత్రి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరా విద్యా సంస్థల అధినేత చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ . ప్రస్తుతం పిల్లలకు విద్యతో పాటు, వ్యాయామం ఎంతో అవసరం అని, ఇతరుల పిల్లలతో తమ పిల్లలను పోల్చకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. చివరిగా వివిధ రంగాల లో నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ లను అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎరా పాఠశాల విద్యార్థులు

ఆర్ఐ పిఈ రామకృష్ణను సన్మానించిన ఏపి ఎస్ఏ పిఈ నేతలు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రీజనల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఆర్ఐపిఈ)గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను ఏపిఎస్ఏ పిఈ అసోషియేషణ్ నేతలు సోమవారం ఘనగా సన్మానించారు. ఎస్‌జిఎఫ్ కార్యాలయంలో ఏపిఎస్ఏ పిఈ నేతలు రామకృష్ణను కలిసి పూలమాలలువేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండోసారి ఆర్ఐ పిఈగా రామకృష్ణ బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమన్నారు. జోన్-4వ్యాయామ విద్య, క్రీడల అభివృద్ధి మరింతగా జరగాలని అసోషియేషన్ తరుపున సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సంఘం నేతలు ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, ఆంజినేయులు, రాజశేఖర్‌రెడ్డి, జగదీష్, భయప్ప, పృద్విరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ పిఈ రామకృష్ణను సన్మానిస్తున్న ఉద్యోగులు

బిజెపి నుంచి మహిళా నేతల బహిష్కరణ - జిల్లా అధ్యక్షులు కొనకొండ్లరాజేష్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఇటీవల నగరలో సంచలనం రేపిన హనీట్రాప్ కేసులో సంబంధం ఉన్న మహిళా నేతలను బిజెపి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ పేర్కొన్నారు. హనీట్రాప్ కేసులో బిజెపికి చెందిన చంద్రకళరాయల్, మల్లేశ్వరి, అనంతకుమారిలను పోలీసులు అరెస్టు చేశ్యూరన్నారు. దీంతో వారి ముగ్గురుని బిజెప్ది నుంచి సస్పెండ్ ఏస్తున్నట్లు ఆయన ప్రశ్నించారు. బిజెపి క్రమశిక్షణగల పార్టీ అని ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించబోదన్నారు. భవిష్యత్తులో వీరికి బిజెపితో ఎలాంటి సంబంధం ఉండదని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా ఈ వ్యవహారంలో ఎవరికి సంబంధం ఉన్నా పార్టీ ఉపేక్షించబోదని ఆయన స్పష్టం చేశ్యారు. హనీట్రాప్ విషయంలో బాధతులకు న్యాయం జరగాలని ఎంత పెద్దవారు ఉన్నా రాజకీయ నాయకులు ఉన్నా ఉపేక్షించకుండా బాధితుల పక్షాన నిలవ్వాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

అనంతలో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ ప్రారంభం

అనంతపురం కల్చరల్ 27 ప్రభాతవార్త

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ, ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఏబిహెచ్ఎఫ్ఎల్), తమ భారతదేశ వ్యాప్త పంపిణీ నెట్‌వర్క్‌ను విస్తరించే విస్తృత ప్రణాళికలో భాగంగా, అనంతపురంలో ఒక కొత్త శాఖను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఈ శాఖ ప్రారంభంతో, ఆంధ్రప్రదేశ్‌లో ఏబిహెచ్ఎఫ్ఎల్ యొక్క మొత్తం నెట్‌వర్క్ 12 శాఖలకు పెరిగింది. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తమ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు, వినియోగదారులకు మరింతగా చేరువుతుందని సంస్థ ఎండి సీఈవో పంకజ్ గాడ్గిల్ అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, ఏబిహెచ్ఎఫ్ఎల్ ఏప్రిల్ 27 నుండి మే 31, 2026 వరకు వర్తించేలా, ఎటువంటి లాగిన్ ఫీజులు లేకుండా రూ. 50 లక్షల వరకు తక్షణ రుణ మంజూరు సౌకర్యంతో కూడిన ప్రత్యేక ఆఫర్ ను అందిస్తోంది. దీని ద్వారా ఈ కొత్త శాఖలలోని వినియోగదారులు మరింత వేగంగా, అందుబాటు ధరలో రుణ సదుపాయాన్ని పొందగలుగుతారని తెలిపారు.

పునాది దశ నుంచి అభ్యసన పటిష్ఠంగా ఉండాలన్జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

మాట్లాడుతున్న డిడబ్ల్యూ, సిడబ్ల్యూ, ఆఓడి శశికళ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వివేకానంద జూనియర్ కళాశాల లో 27.04.26 సోమవారం నుంచీ జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు ప్రీ ప్రైమరీ స్థాయిలోనే అభ్యసన పటిష్టం చేయడానికి మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలల టీచర్లు మరియూ అంగన్వాడీ సూపర్వైజర్లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కీ రిసోర్స్ పర్సన్స్ 6 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ప్రారంభోత్సం కార్యక్రమానికి డిడబ్ల్యూ, సిడబ్ల్యూ య, ఆఓడి శశికళ పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమం ప్రాధాన్యతను తెలియచేశారు. ఈ శిక్షణలో శ్రద్ధగా విని తర్వాత మండల స్థాయిలో జరిగే శిక్షణ లో అన్ని అంశాలు క్షుణ్ణంగా వివరించాలని తెలియచేశారు. అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ పి.వేణుగోపాల్, సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఎఎంఓ కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ. .డిఆర్‌పిలు అందరూ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని అంతిమ లబ్ధిదారులోన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కెపిఆర్‌లు, డిఆర్‌పిలు పాల్గొన్నారు.

మహిళల భద్రత బాలికల సంరక్షణ మనందరి బాధ్యత

- తహాశీల్దార్ షర్మిల, ఎంపీడీఓ తేజోష్ణ, సిఐ వెంకటేశ్వర్లు

- పామిడిలో మహిళలు బాల బాలకల భద్రతపై అవగాహన

మాట్లాడుతున్న తహాశీల్దార్ షర్మిల

.హాజరైన మహిళలు

పామిడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మహిళల భద్రత, బాలికల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని తహాశీల్దార్ షర్మిల, ఎంపీడీఓ తేజోష్ణ, అనంతపురం మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు, పామిడి ఎస్ఐ రాఘవేంద్రప్ప పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు సోమవారం సాయంత్రం మహిళలు బాల బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత, సంక్షేమం కేవలం ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమం మాత్రమే కాదని యావత్ సమాజం కలిసికట్టుగా ముందుకు నడవాల్సిన అంశం అంటూ విద్య, ఉపాది, భద్రత వంటి రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతికి తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తున్న పోటీ ప్రపంచంలో బాల బాలికలు విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అత్యున్నత విద్యను అభ్యసించినప్పుడే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించగలరని ఈక్రమంలో మహిళలు బాలికల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు ఆకర్షణ మోజులో పడి బంగారు భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు, జూదాలకు దూరంగా ఉంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలియజేస్తూ తల్లిదండ్రుల వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలని, ఏవైనా లింకులు వచ్చినప్పుడు ఓపెన్ చేయరాదని ఓటిపిలు చెప్పవద్దని సూచిస్తూ సైబర్‌క్రైం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ స్త్రీ శక్తి యాప్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు 100, 181కు డయల్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌లో జిల్లాకు చోటు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఈనెల 24,25 తేదీలలో ఎన్ టి ఏ (నోబుల్ టీచర్స్ అసోసియేషన్) నాలుగవ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస రాజు అధ్యక్షతన విజయవాడలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఇందులో అనంతపురం జిల్లా నుండి ఇద్దరికీ కార్యవర్గంలో చోటు దక్కింది. డాక్టర్ హెచ్ గోవిందు ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా, జి నరేష్ బాబు ని రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ టి ఏ అధ్యక్షులు మాట్లాడుతూ.... నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించామని, పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను ప్రభుత్వం చెల్లించుటకు కృషి చేశామని, గత ఎనిమిది సంవత్సరాలుగా అగ్రేడేషన్లో తమ స్థానాలు కోల్పోయి ప్రతి సంవత్సరం ట్రాన్స్ఫర్లకు గురవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పండిట్ల అందరికీ ప్రభుత్వంతో మాట్లాడి ప్రమోషన్లు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ లు భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి , ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , వేపాడ చిరంజీవికి ధ ్య వా ద వ ు ల ు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైమా రావు మాట్లాడుతూ.... ఉపాధ్యా యులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా తీర్చడానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సిద్ధంగా ఉంటుందని, ఏ సమస్యనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సామరస్యంగా పరిష్కారం చేయగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారిని అభినందించారు. డాక్టర్ గోవింద్ మాట్లాడుతూ... పండితులకు సరైన న్యాయం నోబెల్ టీచర్స్ అసోసియేషన్ చేసిందని, అందుకు ప్రభుత్వానికి మరియు ఎన్.టి ఏ సంఘానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.

గోవిందు

నరేష్ బాబు

నలుగురు పోలీసుల ఉద్యోగాలు ఔట్

న(మొదటి పేజీ తరువాయి) అత్యంత సన్నిహితంగా మెలిగిన పోలీసులకు ఉద్యోగాల నుండి తొలగించడంతో పోలీసు వర్గాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అనంతపురం జిల్లాలో మునుపెన్నడూ ఈ స్థాయిలో పోలీసులపై వేటు పడిన దాఖలాలు లేవు. అనంతపురం జిల్లాలో సంచలనం సృష్టించిన హనీట్రాప్ కేసులో ఉన్నతాధికారులు కొరడా ఝళిపించడం పోలీస్ శాఖ వర్గాల్లో కలవరం పెడుతుంది. నిందితులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటంతో పాటు శ్రీహర్ష, సీఐ బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించినట్లు తేలడంతో రాప్తాడు. సీఐ శ్రీహర్షను ఉద్యోగం నుంచి తొలగిస్తూ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఆ శాఖ పై ప్రజలకు నమ్మకం ఏర్పడిందని చెప్పవచ్చు. హనీట్రాప్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న రంగమ్మ అలియాస్ చిన్ని, మల్లీశ్వరి, ఉమాదేవిలతో వీరు సన్నిహితంగా ఉన్నట్లు విచారణలో తేలింది. నిందితుల ఖాతాల నుంచి సీఐ, కానిస్టేబుళ్ల ఖాతాలకు రూ. లక్షల్లో నగదు బదిలీ అయినట్లు రూఢీ అయ్యింది. బెంగళూరు జాతీయ రహదారి వెంబడి ఓ రెస్టారెంట్ కేంద్రంగా వీరు పంచాయితీలు జరిపినట్లు వీడియో, ఆడియో ఆధారాలను విచారణాధికారులు సేకరించారు. కానిస్టేబుళ్ల నిందితులతో చాలా సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శిక్షణ ఎస్పీ అశ్విన్, తాడిపత్రి ఏఎస్పీ రోహిత కుమార్ పూర్తిస్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. దీంతో పోలీసు అధికారులు కుపీ లాగారు. అనంతపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో హనీట్రాప్ నకు గురైన కొందరు బాధితులు ఫిర్యాదు చేయడంతో అక్కడి ఎస్సై రాంబాబు నిందితులకు అనుకూలంగా పంచాయితీ చేసినట్లు విచారణలో తేలింది. కొందరు మహిళల నుంచి రాంబాబు డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలూ వచ్చాయి. ఈ విషయం ఉన్నతాధికారుల విచారణలో నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసు అధికారులు దర్యాప్తు వేగవంతంగా చేసి బాధ్యులను పోలీసు అధికారులు సిబ్బందిపై సంచలన నిర్ణయం తీసుకోవడం జిల్లావ్యాప్తంగా చర్చంగా మారింది. రహస్య విచారణ దర్యాప్తు వేగవంతంతో సాగడంతో ఇంకా ఈ ఉచ్చు ఎవరి పైన చుట్టుకుంటుందోనని పోలీసు వర్గాలు భయాందోళనకు గురవుతున్నారు. ముఠా సభ్యులతో పోలీసులు అధికారులు మాట్లాడిన కాల్ రికార్డులు, ఫోన్ సంభాషణతో అధికారులు కూపి లాగి దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగినట్లు అవగతమవుతోంది. అలాగే ఇప్పటిదాకా ధైర్యం చేసి 20 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఇప్పటిదాకా ఒక కోటి నాలుగు లక్షల రూపాయల మేరకు ముఠా సభ్యులు బాధితుల నుండి బలవంతంగా గుంజేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. డబ్బులు లేని పక్షాన వారి వద్ద నుండి బలవంతంగా రాయించుకున్న ప్రాంసరీ నోట్లను అధికారులు చించేసినట్లు తెలుస్తోంది. మరోవైపు బిజెపి, టిడిపి వైసిపి పార్టీలకు చెందిన కొందరు నిందితులతో మూలాఖత్ అయి పెద్ద ఎత్తున అక్రమాలకు దందాలకు, పాల్పడిన ఆయా పార్టీల అధిష్టానం ఉద్వాసన పలకడం జోరుగా చర్చలు సాగుతున్నాయి.

తాడిపత్రిలో జంట హత్యల కలకలం

న(మొదటి పేజీ తరువాయి) తరలించారు. అబ్దుల్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానంతో అబ్దుల్ స్నేహితులు కార్తీక్, గౌస్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఆధిపత్యం కోసం మల్లిక అనే హిజ్రా హత్య :

ఆధిపత్యం కోసం మల్లిక అనే హిజ్రాను తోటి హిజ్రాలు హత్య చేశారని పోలీసులు భావిస్తున్నారు. తాడిపత్రి పట్టణంలోని మల్లిక అనే హిజ్రాను శిరీష అనే హిజ్రాతో పాటు మరికొంతమంది కిడ్నాప్ చేసి చల్లవారిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో హత్య చేసి మృతదేహాన్ని రైలు పట్టాలపై పడవేశారని పోలీసులు అనుమానిస్తున్నారు. గత పదిరోజుల క్రితం హిజ్రాలు మల్లిక, శిరీషలు ఘర్షణ పడ్డారు.

ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో మల్లిక అనే హిజ్రా శిరీష అనే హిజ్రాపై ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇరువురిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. శిరీషపై మల్లిక ఫిర్యాదు చేసిందన్న ఉద్దేశంతో ఆదివారం రాత్రి మల్లికను శిరీషకు చెందిన వర్గం వారు హత్య చేసి ఉంటారని, మల్లిక మృతదేహంతో బంధువులు, తోటి హిజ్రాలు మహాత్మాగాంధీ సర్కిల్‌లో ఆందోళన చేపట్టారు. సిబి రోడ్డు ప్రధాన రహదారిపై ఆందోళన చేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులకు ట్రాన్స్ జెండర్లకు మధ్య వాగ్వివాదం చోటుచేస్తుంది. పోలీసులు తమకు అన్యాయం చేశారని హిజ్రాలు ఆరోపించారు. గత పది రోజుల క్రితం వర్గ విభేదాలు రావడంతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినా న్యాయం జరగలేదని మల్లిక హత్యకు గురైందని హిజ్రాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే మల్లిక హత్యకు గురైందని బంధువులు, తోటి హిజ్రాలు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

శాంతి భద్రతల వైఫల్యంతోనే జంట హత్యలు చోటుచేసుకున్నాయి : మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

శాంతి భద్రతల వైఫల్యంతోనే తాడిపత్రిలో జంట హత్యలు చోటుచేసుకున్నాయని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందని, సబ్ డివిజన్‌లో పోలీసు అధికారులు సామాన్యులకు ఒక విధంగా, అధికార పార్టీకి ఒక విధంగా, ప్రతిపక్ష పార్టీకి ఒక విధంగా ప్రవర్తిస్తున్నారని పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కామెంట్ చేశారు. తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డపాలెంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పెయింటర్ బాషా కుమారుడు అబ్దుల్ హత్యకు గురయ్యాడు. అబ్దుల్ మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో శాంతి భద్రతలు క్షీణించి పోయాయన్నారు. పోలీసులు అధికార పార్టీ వారికి తొత్తులుగా వ్యవహరిస్తూ సామాన్యులను పట్టించుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. రెండు రోజుల క్రితం గోకుల్ లాడ్జిలో 15 కిలోల గంజాయి దొరికితే సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. పోలీసులందరూ టిడిపి కార్యకర్తలు లాగా మారిపోయారని విమర్శించారు. మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మీద పెట్టిన శ్రద్ధ లా అండ్ ఆర్డర్ మీద పెడితే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు స్పందించి తాడిపత్రిలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లో ఉంచాలని ఆయన తెలియజేశారు.

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చెరువులకు నీళ్లు.. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

న(మొదటి పేజీ తరువాయి) రైతులు ఎదుర్కొం టున్న నీటి సమస్యలను కళ్లారా చూసిన ఆ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కోరిక మేరకు ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశం తో మారాల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. నీళ్లు ఇస్తే ఈ ప్రాంతంలోని రైతులు పంటలు సాగులు చేయడమే కాకుండా ఈ గ్రామాల్లో ఉన్న బోర్లలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీరు సాగునీటికి సమస్య ఉండదనే ఆలోచనతో పరిటాల శ్రీరామ్ అడిగిన వెంటనే రైతుల సంక్షేమం కోసం బాగా ఆలోచించి ఎంతో కష్టమైనప్పటికీ ఈ వేసవికాలంలో మారాల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. మాట ఇస్తే దాన్ని అమలు చేసి చూపించే తత్వం టీడీపీ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించడం ద్వారా వారి భరోసాను నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జిల్లేడు బండ గుంజే పల్లి చెరువులకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిసి ఆ నియోజకవర్గంలో ఉన్న మారాలా రిజర్వాయర్ నుంచి నీరు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలిపారు. నీటి విడుదలకు అన్ని సహాయ సహకారాలు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలకు పరిటాల శ్రీరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు ముదిగుబ్బ మండల రైతులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. వారికి పూల వర్షం కురిపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అప్పస్వామి నాయుడు ,కూటమి పార్టీ నాయకులు మండల టీడీపీ కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్, కిష్టప్ప, ఆంజనేయులు , నారాయణస్వామి , లక్ష్మీనారాయణ , జయరాం ,ముదిగుబ్బ మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించండి

- వేసవి దృష్ట్యా తాగునీరు, షామియానాలు ఇతర సౌకర్యాలు ఉండాలి - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత - ఉపాధి హామీ పనుల పరిశీలన.. కూలీల కష్ట, సుఖాలు తెలుసుకున్న సునీత - తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీత

రామగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలో జరుగు తున్న ఉపాధి హామీ పనులను ఆమె సోమవారం ఉదయం పరిశీలించారు. కూలీలు ఎంత మంది హాజరయ్యాన్నది చూశారు. ఆ తర్వాత తానే స్వయ ంగా హాజరును నమోదు చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పనులు చేసేందుకు ఇబ్బందిగా ఉందని కూలీలు అన్నారు. వేసవిలో కూలీ లకు ఏర్పాటు చేయాల్సి న సౌకర్యాల గురించి ఆరా తీశారు. షామియానాలు, తాగునీరు వంటివి కచ్చితంగా ఉండాలన్నారు. ఉదయం కొంత తొందరగా పనులు ప్రారంభించి.. త్వరగా ముగించేలా అధికారులు చూడాలన్నారు.

11 తర్వాత బయట ప్రాంతాల్లో పనులు చేయా లంటే చాలా ఇబ్బందిగా ఉంటుదని.. దీనిని దృష్టిలో ఉంచుకుని పనుల కేటాయింపులు చేయాల న్నారు. కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఎప్పటిక ప్పుడు నీరు ఎక్కువగా తీసుకో వాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రి కి తరలించాలన్నారు. ఈ రెండు నెలల పాటు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచి ంచారు. అనంతరం ఆమె వెంకటాపురం సమీపంలోని వ్యవసా య క్షేత్రాన్ని సందర్శించారు. వేసవి కాలంలో పంటలకు నీరు అందిస్తున్నారా లేదా.. పంటలు ఎలా ఉన్నా యన్నది చూశారు. అలాగే భూగర్భ జలం ఏమైనా తగ్గిందా అన్నది కూడా తెలుసుకున్నారు. పంటలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలన్నారు. కూలీలు కూడా ఉదయం, సాయం త్రం మాత్రమే పనిలో ఉండాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని.. మధ్యాహ్నం వేళ పనులు చేయించవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అందుబాటులోకి ఇనగలూరు టోల్ ప్లాజా - ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

కదిరి-బెంగళూరు, కదిరి-హిందూపురం పట్టణాలకు కలిపే 516జీ జాతీయ రహదారిపై మండలంలోని ఇనగలూరు వద్ద ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా అందుబాటులోకి వచ్చింది. సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు రిబ్బన్ కత్తరించి టోల్ ప్లాజాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ....జాతీయ రహదారులు ఆ ప్రాంత అభివృద్ధికి దూక్సి చి చిన్నాహలుగా నిలుస్తాయన్నారు.

ఈ ప్రాంత వాసులు తిరుపతి, విజయ వాడ, చెన్నై, హిందూపురం, బెంగళూ రు, టుముకూరు పట్టణాలతో వాణి జ్య, బంధుత్వాలు ఏర్పరుచున్నారన్నారు. గతంలో ప్రయాణం బోర్ కొట్టేవిం దంగా దుర్భరంగా సాగుతండేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రయాణం సాఫీగా ఆహ్లాదకరంగా సాగిపోయేందుకు 716జీ జాతీయ రహదారిని అందుబా టులోకి తీసుకువచ్చిందన్నారు. రహదారులు సుదరంగా ఉంటే ఆ ప్రాంతంలో పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఇతర వాణిజ్య సంబంధిత పరిశ్రమలు ముం దుకు వస్తాయన్నారు. అనం తరం బిజెపి మండల పార్టీ కన్వీనర్ ఇడగుట్ట వీరాంజిన ేయులు తండ్రి వెంకట రమణ మృతి చెందడంతో వారి స్వగ్రామం గాజుకుంటప ల్లికి వెళ్లి భౌతిక కాయంపై పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. కుటుంబ సభ్యు లను పరామరి ్శంచి మనోధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాష, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరక్టర్లు నిజాం, సురేష్, నాయకులు రామానాయుడు, అంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోండి - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వేసవిలో నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాస్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీపై సంబంధిత అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూసంబంధిత వివాదాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై తమ వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకో వడం ద్వారా వేగవంతమైన పరిష్కారం అందించగలమని మంత్రి సవిత తెలిపారు.

ప్రజాదర్బార్ లో మంత్రి సవిత

అక్కమ్మగార్ల జాతరలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

- ఎస్సార్సీ ఛైర్మెన్‌తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఆమిద్యాలలో జరిగిన అక్కమ్మ జాతరలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వెలసిన అక్కమ్మ గార్ల జాతరలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొనా న్నరు. గ్రామంలో జాతర ఈనెల 25వ తేదీ నుండి జరుగుతుండగా సోమ వారం చివరిరోజు జాతరలో ఆయన ఎస్సార్సీ ఛైర్మెన్ ముత్తినేని రాజగోపాల్‌లో కలిసి తన స్వగ్రామం ఆమిద్యాలకు చేరుకొని అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు గ్రామ ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం కలిపారు. ఉత్సవాల్లో భాగంగా అక్కమ్మ అమ్మవార్ల మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కన గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హనీ ట్రాప్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) ఉమాదేవి, మల్లీశ్వరి గ్యాంగులతో క్రియాశీలక సంబంధాలు నెరిపినట్లు విచారణలో వెల్లడి అయింది. కనుముక్కల నరేంద్ర రెడ్డి, వయస్సు (45) రుద్రంపేట పంచాయతీ, అనంతపురము రూరల్ మండలం. ఇతను రుద్రంపేట మాజీ వైస్ సర్పంచ్... ఈ హనీ ట్రాప్ కేసులో నరేంద్రరెడ్డి క్రియాశీలకపాత్ర పోషించాడు. రంగమ్మ చిన్ని గ్యాంగ్‌కు ఉమాదేవి, మల్లీశ్వరి గ్యాంగులతో మంచి సంబంధాలు నెరిపాడు. హనీ ట్రాప్‌లో చిక్కుకున్న బాధితులు వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పంచాయతీలు చేయడం... బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, సెటిల్మెంట్లు చేయించడం వంటి కార్యకలాపాల్లో ఇతని పాత్ర ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అంతేకాకుండా హనీ ట్రాప్ గ్యాంగ్ లకు సమస్యలు తలెత్తినప్పుడు కొందరు మీడియా వారితో సంప్రదింపులు జరిపి సెటిల్ చేయడంలో కూడా ఇతను కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది. పొత్తూరు ఓం ప్రకాష్, వయస్సు (45) ఇతను హనీ ట్రాప్ కేసులో ప్రధాన నిందితురాలు రంగమ్మకు బంధువు. పైగా ఆమె స్కార్పియో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తూ, ఈ హనీ ట్రాప్ కార్యకలాపాల్లో సోదరుడి పాత్ర పోషించి బాధితులను భయపెట్టాడు. ఈ హనీ ట్రాప్ కేసు దర్యాప్తులో భాగంగా ఈరోజు సదరు నిందితులను అరెస్టు చేశామని... అనంతరం కోర్టు ముందు హాజరు పరచగా రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించినట్లు అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు తెలిపారు.

మహిళా భద్రతపై ఉపన్యాసాలు..మరోవైపు మహిళలపై దాడులా..?

- టోల్‌గేట్ సిబ్బందిపై దాడిలో ఎమ్మెల్యేపై కూడా కేసు నమోదు చేయాలి - మాజీ ఎంపితలారి రంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి తలారిరంగయ్య

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మహిళా భద్రతపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమావేశం ఏర్పాటుచేసి ఉపన్యాసాలు ఇచ్చి మరుసటి రోజే టోల్‌గేట్ మహిలపై అప్రజాస్వామికంగా దాడి చేయడం సిగ్గు చేటని మాజీ ఎంపి, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త తలారి రంగయ్య విసమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అనుచరులు అన్నమయ్య జిల్లాలో టోల్‌గేట్ సిబ్బందిపై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. కళ్యాణదుర్గంలో పోలీసులతో కలిసి మహిళ్యా భద్రతపై ఎమ్మెల్యే సురేంద్రబాబు సమావేశం ఏర్పాటు చేసిన మరుసటి రోజే టోల్‌గేట్‌లో పని చేస్తున్న మహిళతోపాటు సిబ్బందిపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. టోల్‌గేట్ సిబ్బందిపై దాడి చేస్తే అధికార యంత్రాంగం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. రివర్స్ కేసుపెడతారన్ని భయంతో బాధితులు ముందుకు రాలేదని, సిసి కెమెరాలు ఆప్రాంతంలో ఉన్నాయి కాబట్టే బాధితులకు బాసటగానిలిచాయన్నారు. మరోవైపు ఈ ఘటనపై సీఎం చంద్రబాబునాయుడు సీరియర్ అయ్యారని ప్రచారంజరిగిందని, దానినిస్వాగతిస్తున్నామని,అయితేనిజంగా చిత్తశుద్ధి ఉంటే ఘటనపై సమగ్ర విచారణ జరిపించి ఎమ్మెల్యేపై కూడాకేసు నమోదు చేయాలనివ ఆయన సూచించారు. ఘటన జరిగిన సమయంలో ఎమ్మెల్యే కూడా ఉన్నారని దాడి చేసిన వారికి బాధితులతో వ్యక్తిగత ద్వేశం లేదని కేవలం ఎమ్మెల్యే ఉసిగొల్పడం వల్లే అనుచులు దాడి చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. పారాచూట్‌నేతలవల్ల భద్రత ఉండదని గతంలోనే తాముచెప్పామని ఆయినా ప్రజలు విశ్వశించ లేదన్నారు. నేడు తాము స్పందించాల్సి నఅవసరంలేదనిఅయినప్పటికీ బాధ్యత యుతప్రతిపక్ష నేతగా, ప్రజలపక్షాన ప్రశ్నిస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో టోల్‌గేట్ సిబ్బందిపై దాడి ఘటనలో బాధ్యులతోపాటు ఉసిగొల్పిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగాకూటమి పాలన లో ప్రజలు అన్నింటికీ క్యూలో ఉండాల్సి న పరిస్థితి ఏర్పడిందని విమర్శి ంచారు. రేషన్‌కోసం క్యూ, ఎరువులకోసం క్యూ, నేడు పెట్రోల్ కోసం క్యూ లో ఉండాల్సి న పరిస్థితిని కూటమినేతలు తీసుకొచ్చారన్నారు. బిటిపి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నేటికీ పరిహారంఅందిం చలేద ని, ఇప్పటికైన వారికి పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశ్వారు. అదే విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న మద్యం దుకా ణాల తోపాటు బెల్టు షాపులలో ప్రతి బాటిల్‌పై అధికంగా అమ్మకాలు చేస్తు న్నార ని, ఆ డబ్బు ఎవరి ఖాతాల్లోకి వెళ్తోందని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఒక్క బెల్టుషాపు కూడా నడవకూడదన్న ఆదేశాలు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా అవి అమలు అయ్యాయన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెల్టు షాపులు నిర్వహిస్తే తాట తీస్తానంటూహెచ్చరికలు జారీ చేస్తున్నా విచ్చల విడిగా బెల్టు షాపులు ఏ విధంగా నడుస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ జరిపించి టోల్‌గేట్ సిబ్బందిపై దాడి ఘటనపై బాధ్యులదరిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బిసి గళం విజయవంతమైతే టిడిపినేతలకు ఉలికిపాటుఎందుకు

- బిసి సభను రెడ్ల సభగా కించ పరిచి బిసిలను అవమానిస్తారా - ఎవరి హయాంలో బిసిలకు న్యాయం జరిగిందో చర్చకు సిద్ధమా..? - బిసి సెల్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ విమర్శ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరలో ఆదివారం నిర్వహించిన వైసిపి బిసి గళం విజయ వంతం కావడంతో టిడిపి నాయకులకు మింగుడు పడక ఉలికిపాటుకు గురవుతున్నారని వైసిపి బిసి సెల్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ విమర్శిం చారు. జిల్లావైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన బిసి నేతలతో కలిసి విలేకర్లస మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసిపి బిసి సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి గళం సమావేశాన్ని టిడిపి నేతలు రెడ్ల సభగా అభివర్ణిస్తూ బిసిలను కించపరిచేలా బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడారని విమర్శిం చారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించినజయహో బిసి కార్యక్ర మానికి చంద్ర బాబునాయుడు, నారాలోకేష్, పవన్‌కళ్యాణ్ వచ్చినప్పుడు టిడిపి నేతలకు కనపడలేదా అని ఆయన ప్రశ్నించారు. బిసిల సభకు ఇతర సామాజిక వర్గాలు రావడం అనేది బిసిలకు బలాన్ని చేకూర్చడం అవుతుం దన్నారు. అనంతపురలో పెద్ద ఎత్తున జరిగిన బిసి గళం కార్యక్రమం బిసి నేతల ఆధ్వర్యంలో జరిగిందన్నది టిడిపి నేతలు గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతినాయకుడు బిసి సమస్యలపైనే మాట్లాడారన్నారు. వైసిపి హయాంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డినాయకత్వంలో బిసిలకు అన్ని విభాగాలలో న్యాయం చేశ్వారని, బిసిల సంక్షేమానికి కృషి చేశారన్నారు. అయితే కూటమిపాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో రాష్టంలో బిసిలపై దాడులు జరుగుతున్నా టిడిపి బిసి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆదివారం జరిగిన బిసి గళం కార్యక్రమాన్ని జయ ప్రదంచేసిన పార్టీశ్రేణులందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ ఎజేశ్వారు. విలేకర్లసమావేశ:లో వైసిపి ఎస్‌సిపి సభ్యులు మీసాల రంగన్న, వైసిపి జోనల్ అధికారప్రతినిధి కెవి.రమణ, సాంస్కృతిక విభాగం జోనల్ ప్రెసిడెంట్ రిలాక్స్ నాగరాజు, బిసి సెల్ నగరాధ్యక్షులు బోయ లక్ష్మన్న తదితరులు మాట్లాడుతూ.. టిడిపిలోనేబిసి నేతలు ఆత్మ విమర్శ చేసు కోవాలనిసూచించారు. టిడిపిలో బిసిలకు జరగని మేలు వైసిపిలో జరిగిందని అయినప్పటికీ వాస్తవాలు తెలిసినా కేవలం వైసిపిపై బురదజల్లేలా మాట్లాడ టం సిగ్గు చేటు అన్నారు.వైసిపి సమావేశాన్ని రెడ్డిదళం అన్నారని, కాని టిడిపిని కమ్మదళమాఅని వారు ప్రశ్నించారు. సమావేశంలో బిసి సంఘం నేతలు బెస్త వెంకటేష్, అంకె తేజా, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

మహిళా సాధికారితతోనే దేశ అభివృద్ధి సాధ్యం

మహిళా సాధికారికతకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

పుట్టపర్తి టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే దేశం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి అరామంలో సోమవారం డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో నియోజ కవర్గంలోని ఆరు మండలాల నుంచి విచ్చేసిన 196 మంది డ్వాక్రా మహిళా గ్రామైక్య సంఘాల సహాయకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసయ్య చేతుల మీదుగా మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సాధికారికతను లక్ష్యంగా పెట్టుకుని కూట మి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

నియోజకవర్గంలోని డ్వాక్రా గ్రామ సంఘాల మహిళా సహాయకుల పనితీరును మరింత సమర్థవంతం చేయడానికి ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువస్తూ మొబైల్ ఫోన్లు ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని తెలిపారు.గ్రామ స్థాయిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజలకు చేరవేయడంలో డ్వాక్రా మహిళలు ప్రధాన శక్తిగా ఉన్నారని కొనియాడారు. మహిళలకు అందించిన ఈ మొబైల్ ఫోన్లు వారి సేవలను మరింత వేగవంతం చేసి పారదర్శకతను పెంచుతాయని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తే కుటుంబాలు బలోపేతం అవుతాయని, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుం దని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డి.ఆర్.డి.ఏ పీడీ నరసయ్య, ఆర్డీఓ సువర్ణ, డి ఆర్ డి ఏ ఏపీవోలు సత్యనారాయణ సుభద్ర, సువర్ణ రవీంద్ర, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, విజయ్ కుమార్, శివారెడ్డి, గోపాల్ రెడ్డి ,డిఆర్డిఏ అధికారులు,ఆయా మండలాల టీడీపీ కన్వీనర్లు బోయ రామాంజనేయులు ,ఒలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ , మల్లి రెడ్డి, గంగాధర్ నాయుడు, మైలే శంకర్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి తదితరులు

పెన్నహోబిళంలో శ్రీవారి రథానికి ట్రయల్ రన్ సక్సెస్..!

- పూజల అనంతరం రథానికి తాళ్లు కట్టి ట్రాక్టర్లతో లాగించిన అధికారులు - ఆర్అండ్‌బీ, పోలీస్ అధికారుల సమక్షంలో కొనసాగిన ట్రయల్ రన్ - కొత్త రథం కోసం ఇంకెన్నేళ్ళు ఎదురుచూడాలంటున్న శ్రీవారి భక్తులు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వారి రథానికి సోమవారం ఆర్అండ్‌బీ, పోలీసు అధికారుల సమక్షంలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. మధ్యాన్నం ఆలయ కార్యనిర్వహణ సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల బృందంతో కలిసి రథానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆర్అండ్‌బీ ఏఈ నాగభూషణం, ఎస్ఐ జనార్ధననాయుడు సమక్షంలో రథానికి తాళ్లు కట్టి రెండు ట్రాక్టర్లతో లాగించి ట్రయల్ రన్ నిర్వహించారు. మే నెల 6వ తేదీన రథోత్స వం నిర్వహించడానికిగాను ఈ ఏడాది కూడా పాత రథానికి మరమ్మతులు చేయించారు. రెండళ్ల క్రితం చేపట్టిన నూతన రథం నిర్మాణం నత్తనడకన కొనసాగడం, రథం తయారీకు వినియోగిస్తున్న కలప నాణ్యతపై అనేక ప్రశ్నలు తలెత్తిన క్రమంలో రథం తయారీ కాస్తా అర్ధాంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. దీంతో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఇతర సభ్యులు, ఈవో సాకే రమేష్‌బాబు పాత రథానికి మరమ్మతులు చేయించి రథోత్స వానికి సిద్ధం చేయించారు. నూతన రథం తయారీకు భక్తుల నుండి విరాళాలు పుష్కలంగా వస్తున్నా రథం తయారీను పకడ్బందీగా, వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం చేపట్టి పూర్తీ చేయించడంలో దేవాదాయశాఖ నిర్లక్ష్యం వహిస్తోందని భక్తులు విమర్శిస్తున్నారు. స్వామి వారి నూతన రథం కోసం ఇంకా ఎన్నేళ్ళు ఎదురు చూడాలని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మీనుగ రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, మంగళ చిన్న నారాయణప్ప, ధనుంజయ ఆచారి, అర్చకులు ద్వారకనాధాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేసిన లక్ష్మీనరసింహుని పాత రథానికి ట్రాక్టర్ల తో లాగి ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

రథంవద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు ..

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ, సర్వే, మరియు ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌లను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న మ్యుటే షన్లు, భూమి వివాదాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలని సూచించారు. పైలట్ ఫేజ్ మరియు రీసర్వే పనుల పురోగతిని సమీక్షించారు. నాన్‌సిగ్నల్ గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మే నెలలో పంపిణీ చేయాల్సిన కొత్త పాస్ పుస్తకాల కోసం ముందస్తుగా గ్రామసభల షెడ్యూల్ ఖరారు చేయాలని, జూన్ నాటికి పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేశారు.నిషేధిత జాబితా (22ఏ) నుండి భూము లను తొలగించే ప్రక్రియ లో వేగం పాటించాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కల ెక్టర్ ఆదేశించారు. మే 1, 20 26 నుండి ప్రారంభం కానున్న మొదటి విడత జనాభా గణన (హౌస్ లిస్టింగ్) కోసం చార్జ్ ఆఫీసర్లు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది నియామ కం, శిక్షణ మరియు మెటీరియల్ పంపిణీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు మరియు తహశీల్దార్లు పాల్గొన్నారు.

వీసీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయష్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ మరియు జడ్పి సీఈఓ నాగరాజునాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 399 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ లో 216 అర్జీలను, 183 అర్జీలను ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించడం జరిగింది. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిసి వీరరాజు, డిఆర్డిఏ పిడి శైలజ, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమా ర్ బాబు, డిసిఓ అరుణ కుమారి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, కలెక్టరేట్ సెక్షన్ సూపరిం టెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ఘనంగా కెఎం.అరాఫత్ వివాహ రిసెప్షన్ వేడుకలు

- హాజరైన మంత్రిపయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, కెఎం.షకీల్‌షఫి, ఎం.ఎస్.రాజు తదితరులు

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

రాజ్య సభ మాజీ సభ్యులు కెఎం.సైఫుల్లా మనవడు, దివంగత టిడిపి నేత కెఎం.రహంతుల్లా కుమారుడు కె.ఎం.అరాఫత్ వివాహ రిసెప్షన్ కార్యక్ర మం సోమ వారం స్థానిక ఎంవైఆర్ కళ్యాణ మండపంలో కన్నుల పండువగా జరిగింది. మాజీ రాజ్య సభ సభ్యులు కెఎం. సైఫుల్లా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కెఎం.సైఫుల్లా కుటుంబానికి సంబంధించి అభిమానులు, బంధుమిత్రులు వివిధ రాజకీయ పార్టీల నాయ కులు, కార్యకర్తలు హాజరై కెఎం.అరాఫత్‌ను ఆశీర్వదించారు. తెలుగుదేశం, వైసిపి, కాంగ్రెస్ తదతర రాజకీయ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. రాష్ట్ర మంత్రి పయ్యావులకేశవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అలిమినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఏడిసిసి బ్యాంకు అధ్యక్షులు కేశవరెడ్డి, మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.ఎంషకీల్‌షఫి, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరి టాల శ్రీరామ్, మడకశిర ఎంఎల్ఏ ఎం.ఎస్.రాజు, టిడిపి జిల్లా నేతలు గోనుగుంట్ల విజయ్‌కుమార్, శ్రీధర్‌చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, చంద్రదండు ప్రకాష్, రాయల్ మురళీ, రామలింగారెడ్డి, జయరామ్‌నాయుడు, నరసనా యుడు తదితరులు హాజరై పెళ్లికుమారున్ని ఆశీర్వదించారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఛైర్మన్, కొగడం విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఎర్రిస్వా మిరెడ్డి, నార్పల సత్యానారాయణరెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, అనంతపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహ్మద్ తదితరులు పెళ్లి కుమారున్ని ఆశీర్వదించారు. ఈ విధంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరై కెఎం.అరాఫత్‌కు వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.